



EVENING EDITION

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

4 PM
www.suryaa.com
శుక్రవారం
27 సెప్టెంబర్ 2024
పేజీలు: 02

# దేవర రివ్యూ

టాలీవుడ్ యంగ్ టైగర్ ఎన్టీఆర్ వెండి తెరపై కనిపించి దాదాపు రెండున్నర ఏళ్ళు అయ్యింది. ఇక సోలోగా కనిపించి దాదాపు ఆరేళ్ళు అయ్యింది. త్రిబుల్ ఆర్ సినిమా తర్వాత ఎన్టీఆర్ తెరపై కనిపించిందే లేదు. ఇక సోలాగా ఎన్టీఆర్ చివరిగా అరవింద సమేత వీర రాఘవరెడ్డి సినిమాతో ప్రేక్షకులను పలకరించాడు. ఈ క్రమంలో ఎన్టీఆర్ సోలోగా స్క్రీన్పై చూడటం కోసం నందమూరి అభిమానులు కాదు.. తెలుగు సినీ ప్రేక్షకులంతా ఎంతో ఆత్రుతగా వెయిట్ చేశారు. ఎట్టకేలకు చివరికి దేవరా రిలీజ్ టైం రానే వచ్చింది. అటు ఆచార్య లాంటి డిజాస్టర్ తర్వాత కొరటాల కసితో తెరకెక్కించిన దేవర.. గతంలో ఎన్టీఆర్ - కొరటాల కాంబోలో వచ్చిన జనతా గ్యారేజ్ లాంటి బ్లాక్ బస్టర్ సక్సెస్ అందుకుందా.. ఆర్ఆర్ఆర్ రేంజ్‌లో మరోసారి తారక్ తన సత్తా చాటుకున్నాడా.. లేదా.. ఆడియన్స్ అంచనాలను అందుకుందో లేదో ఒకసారి రివ్యూ లో చూద్దాం.

**కథ**

సముద్ర తీరాన నాలుగు ప్రాంతాలు.. ఆ ప్రజలంతా సముద్రంలో కొందరు వ్యాపారుల స్మగ్లర్ గూడ్స్.. దొంగతనానికి సహాయం చేస్తూ, చేపలు పడుతూ ఉంటారు. ఇక ఈ నాలుగు గ్రామాలకు నలుగురు పెద్దలు ఉంటారు. వారిలో ఒక ఊరికి దేవర (ఎన్టీఆర్) మరో ఊరికి బైరా(సైఫ్) పెద్దలుగా వ్యవహరిస్తూ ఉంటారు. వీరిద్దరు స్నేహితులు కూడా. ఇక ఈ టీంలోనే మరో ఊరి పెద్ద శ్రీకాంత్ కూడా ఉంటాడు. నాలుగు గ్రామాలకు చెందిన వాళ్లంతా ప్రతి ఏటా ఆయుధ పూజల్లో పాల్గొని మిగిలిన గ్రామాల వాళ్లను యుద్ధంలో ఓడించే.. ఆయుధాలను తమ సొంతం చేసుకుని తమ ఊరికి తీసుకువెళ్తారు. ఇక దేవర ఓసారి బైరవను ఓడించి.. ఆయుధ్ధాలని ఎప్పుడు వెళ్లని శ్రీకాంత్ ఊరికి వెళ్లేలా చేస్తాడు. దీంతో దేవర ఆధిపత్యాన్ని.. తన ఓటమిని బైర తట్టుకోలేక దేవరపై పగబడతాడు. తర్వాత దేవర కనిపించకుండా పోతాడు. దాదాపు 14 ఏళ్ల తర్వాత దేవర కొడుకు వరా ఎంట్రీ ఇస్తాడు. తండ్రి తనను వదిలేసి వెళ్లిపోయాడని కోపంతో బైరా టీంలో ఉంటూ తండ్రి పై కోపంతో తండ్రిమే చంపేయాలనుకుంటాడు. ఈ క్రమంలోనే వరాను తంగం ప్రేమిస్తుంది. ఇక కొంతకాలానికి బైరా దేవరను చంపేందుకు కొడుకు వారని పంపిస్తాడు. ఇంతకీ బైరా జట్టు దేవరను చంపారా.. దేవర అన్నేళ్లు కనిపించకుండా ఎక్కడికి వెళ్లి పోయాడు.. కథ ఎక్కడితో ముగిసింది.. అనేది మొదటి పార్ట్ లో చూపించారు.

**విశ్లేషణ**


కొరటాల శివ సినిమాను ఎప్పటిలాగే చాలా స్లోగా మొదలు పెట్టాడు. మొదటి 30 నిముషాలు అసలు కథలో బాసలేదు. విజిల్స్ వేసేలాంటి సీన్లు ఒక్కటి కూడా రాలేదు. కథ చాలా స్లోగా, రొటీన్ గా మొదలు పెట్టాడు అన్న ఫీలింగ్ ఆడియన్స్ కు కలుగుతుంది. ఇక మొదటి అరగంటలోనే సైఫ్, ఎన్టీఆర్ మధ్య యుద్ధం చూపించిన ఫ్యాన్స్ నుంచి అనుకున్న రేంజ్ లో విజిల్ మూమెంట్ ఉండదు. ఏదో ఉంది అన్నట్లుగానే ఆ ఫైట్ ఉంది. అసలు మొదటి గంటలో ఎన్టీఆర్ అంటే పడి చచ్చే అభిమానులకు చెప్పకునేందుకు హైలెట్గా నిలిచే ఒక్క సీన్ కూడా లేదంటే కొరటాల స్క్రీన్ ప్లే ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. గేమ్ ఆఫ్ థ్రోన్ అనే అంతలా సినిమాలో అసలు ఏమీ లేదు. కనీసం కథ మొదలై గంట అయినా సినిమాలో ఒక్క ట్విస్ట్ కూడా చూపించలేదు. సినిమా ఫ్లాట్ గా మెల్లగా సాగింది. ఇంటర్వ్యాల్ బ్యాంగ్ కూడా వీక్ గానే ఉంది. ఇక జాన్వి కపూర్ ఎంట్రీ అసలు ఫస్ట్ షాప్ లో లేనేలేదు. సెకండ్ హాఫ్ లో ఆయుధాల కోసం వర చేసే ఫైట్ కాస్త సో సోగా అనిపించింది.. ఎన్టీఆర్ కొడుతుంటే బైరా గ్యాంగ్ ప్రాణాలతో కొట్టుమిట్టాడే సీన్ ఫాన్స్ లో కొస్త ఊపునిచ్చింది.

సెకండ్ హాఫ్‌లో వర ఫైట్ తర్వాత వచ్చిన చుట్టుమల్లె చుట్టేసావే సాంగ్‌తో ప్రేక్షకులు కాస్త చిల్ అయ్యారు. ఇక సెకండ్ హాఫ్ లో దేవర తిరిగి ఎంట్రీ ఇచ్చాడు. చాలా గ్యాప్ తర్వాత దేవర ఊరికి వచ్చిన కనీసం తన ఎంట్రీ కి విజిల్స్ పడలేదు. మా ఆయుధాలు మంచి నుంచి పుట్టాయి.. మీ ఆయుధాలు మంచిని చంపడానికే పుట్టాయి.. మీ వాళ్ల కోసం ఈ పని కోసం మళ్లీ నా దగ్గరకు వస్తే మీ సవాలు కూడా ఈ గట్టు దిగవు అంటూ దేవర గతంలో చెప్పిన ట్రైలర్.. డైలాగు లాంటివి ఒకటి రెండు తప్ప అసలు డైలాగ్స్ కూడా ఏమీ రాయలేదు కొరటాల. అసలు ఒక్క డైలాగ్ కూడా విజిల్స్ లేకపోవడంతో డీలా పాడిన ప్రేక్షకుడికి సెకండ్ హాఫ్ లో వర సముద్రంలో చేసే ఫైట్ బాగున్న ఆ ఊపును ఆడియన్స్ ఎంజాయ్ చేయలేకపోయారు. ఆచార్య వాళ్ల వీళ్ల ఇన్వాల్వ్ అవ్వడం వల్ల కద పోయిందనుకోవచ్చు. కానీ.. దేవర పార్ట్ 1 చూశాక కొరటాల సీన్ అయిపోయిందని కొత్తగా రాయడం.. తీయడం.. పూర్తిగా ఆపేసాడు అని క్లియర్ గా అర్థమవుతుంది. ఈ క్రమంలోనే మాస్ రొటీన్ సినిమాను మరింత నీరసంగా తన స్టైల్ లో తెరకెక్కించి ఆడియన్స్ డీలపడేలా చేశాడు.

**పర్ఫామెన్స్**

ఇక నటి నటుల పర్ఫామెన్స్ కి వస్తే ఎన్టీఆర్ నటనకు పేరు పెట్టడానికి లేదు. తన నటనతో తను మెప్పించడానికి చూశాడు. కానీ కథలో కంటెంట్ లేకపోతే తారక్ మాత్రం ఏం చేస్తాడు. ఇక హీరోయిన్ జాన్వి కపూర్ పాత్ర నడివి పరిమితం. అందాల ఆరబోతకే అమ్మడి పాత్ర అనిపించింది. నటన గురించి చెప్పకోవడానికి స్కోప్ లేదు. సైఫ్ అలీ ఖాన్ ఓకే అనిపించుకు న్నాడు. శ్రీకాంత్, ప్రకాష్ రాజ్ గెటప్స్ విషయంలో మరింత కేర్ తీసుకోవాల్సిందని అనిపించింది. ఇక మురళి శర్మ ఇలాంటి పాత్రలు ఎన్నో నటించాడు. ఈ క్రమంలో ఆ పాత్రకు పూర్తి న్యాయం చేశాడు. షైన్ టామ్ చాక్, గెటప్ శీను తదితరులు తమ పాత్ర మేరకు మెప్పించారు.

చివరిగా కొరటాల శివ కథనాలు ప్రేక్షకుడి అంచనాలను అసలు అందుకోలేకపోయాయి. సెకండ్ హాఫ్ లెన్త్ ఎక్కువైంది. అయితే ఎన్టీఆర్ నటన యాక్షన్ చూడడానికి, అనిరుధ్ రవిచంద్రన్ సంగీతం ఎంజాయ్ చేసేందుకు, రత్నవేలు సినిమా ఆటోగ్రఫీ కోసం దేవరను చూడొచ్చు. కానీ.. ఎక్కువ అంచనాలతో వెళితే నిరాశ ఎదురవుతుంది.





## అక్టోబర్ 3న ఓటీటీలోకి..
# భలే ఉన్నాడే

మన టాలీవుడ్ యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో జోవియల్ స్టార్ రాజ్ తరుణ్ హీరోగా నటించిన చిత్రాలు రీసెంట్ గా బ్యాక్ టు బ్యాక్ అయితే రిలీజ్ కి వచ్చాయి. అలా ఈ రెండు మూడు నెలల్లోనే మొత్తం మూడు రిలీజ్ లతో రాజ్ తరుణ్ రాగా తన నుంచి రీసెంట్ గా వచ్చిన మూడో చిత్రమే "భలే ఉన్నాడే". దర్శకుడు శివసాయి వర్దన్ తెరకెక్కించిన ఈ చిత్రం అనుకున్న రేంజ్ లో రెస్పాన్స్ ని అందుకోలేదు. అయితే ఈ చిత్రం ఫైనల్ గా ఓటిటిలో స్ట్రీమ్ అయ్యేందుకు సిద్ధం అయ్యింది. ఈ చిత్రాన్ని మన తెలుగు స్ట్రీమింగ్ యాప్ ఈటీవీ విన్ వారు సొంతం చేసుకోగా ఇందులో ఈ చిత్రం రానున్న అక్టోబర్ 3 నుంచి స్ట్రీమింగ్ కి అందుబాటులోకి తీసుకురానున్నట్టుగా అనౌన్స్ చేసేసారు. ఇక ఈ చిత్రంలో కొత్త నటి మనీష కందుకూర్ హీరోయిన్ గా నటించగా శేఖర్ చంద్ర సంగీతం అందించారు. అలాగే మారుతీ టీం, రవికిరణ్ ఆర్ట్స్ వారు నిర్మాణం వహించారు.

# మంత్రి పొంగులేటి నివాసంపై ఈడీ దాడి



మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నివాసంలో ఈడీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. ఏకకాలంలో 16 చోట్ల సోదాలు చేస్తున్నారు. ఢిల్లీ నుంచి వచ్చిన 16 బృందాలు సీఆర్పీఎఫ్ పోలీసుల భద్రత నడుమ హైదరాబాద్‌లోని మంత్రి పొంగులేటి ఇంటితోపాటు ఆఫీసుల్లో తనిఖీలు చేస్తున్నాయి. కాగా, గతేడాది నవంబర్‌లో పొంగులేటి నివాసాలపై ఈడీ దాడులు నిర్వహించిన విషయం తెలిసిందే. నవంబర్ 3న ఖమ్మం పట్టణంలోని ఆయన నివాసాలతోపాటు హైదరాబాద్‌లోని నందగిరిహిల్స్‌లో ఉన్న ఇంట్లో కూడా ఈడీ, ఐటీ అధికారులు తనిఖీలు చేశారు. అదేవిధంగా బంజారాహిల్స్ రోడ్ నంబర్ 10లో రాఘవా ప్రైడ్‌లోనూ సోదాలు నిర్వహించారు.



# రాజమౌళి సెంటిమెంట్‌ను బ్రేక్ చేసిన ఎన్టీఆర్

**ఎస్ఎస్ కార్తికేయ**

రాజమౌళితో సినిమా తీసిన తర్వాత హీరోల నెక్స్ట్ మూవీ ఫ్లాప్ అవుతుందనే సెంటిమెంట్‌ను ఎన్టీఆర్ బ్రేక్ చేశారని జక్కన్న కుమారుడు SS కార్తికేయ పేర్కొన్నారు. '23 ఏళ్ల క్రితం ఎవరితో అయితే మొదలైందో ఆయనతోనే ఆ సెంటిమెంట్ బ్రేక్ అయింది. NTRను దగ్గరి నుంచి చూస్తూ పెరగడం, ఇప్పుడు ఆయన అద్భుతాలకు సాక్షులు కావడం ఎంతో ప్రత్యేకం. దేవర మాస్ అదిరిపోయింది. అభిమానులకు ఎన్టీఆర్ ఇచ్చిన బహుమతి ఇది' అని తెలిపారు.



# శ్రీశైలానికి అతి పెద్ద ఫ్లైఓవర్

రాష్ట్రంలోని మన్ననూర్ నుంచి ఏపీలోని శ్రీశైలం వరకు 55 కిలోమీటరు మేర అతి పెద్ద ఫ్లైఓవర్ నిర్మించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలను కేంద్రం, ఎన్ టీసీఏకు పంపింది. ఈ ప్రాజెక్టు కోసం రూ.7,000 కోట్లు ఖర్చు చేయనుంది. ఇది కార్యరూపం దాలిస్తే దేశంలోనే అతిపెద్ద ఫ్లైఓవర్‌గా నిలవనుంది. మన్ననూరు నుంచి దట్టమైన అడవుల అందాలను వీక్షిస్తూ, స్వచ్ఛమైన గాలిని పీలుస్తూ నేరుగా శ్రీశైలం వెళ్లవచ్చు.



# ఇవాళ భారీగా పెరిగిన బంగారం ధరలు

దేశంలోని బులియన్ మార్కెట్‌లో బంగారం ధరలు నిన్నటితో పోలిస్తే ఇవాళ భారీగా పెరిగాయి. హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడ వంటి ప్రధాన నగరాల్లో 22 క్యారెట్ల (10 గ్రాములు) బంగారం ధర రూ. 400 పెరగడంతో రూ. 71,000 కి చేరింది. అలాగే 24 క్యారెట్ల (10 గ్రాములు) బంగారం ధర రూ. 430 పెరగడంతో రూ. 77,450 కి చేరుకుంది. ఇంకా కిలో వెండి ధర రూ. 1,000 పెరిగి.. రూ. 1,02,000 గా ఉంది.



# ప్రకాశ్ రాజ్ ట్వీట్.. స్పందించిన పవన్

తిరుపతి లడ్డూ వివాదం నేపథ్యంలో ప్రకాశ్ రాజ్, పవన్ కళ్యాణ్ మధ్య ట్వీట్‌ల పరంపర కొనసాగుతోంది. ఈ ట్వీట్‌లను ఉద్దేశించి పవన్ ఓ ఇంటర్వ్యూలో స్పందించారు. 'ప్రకాశ్ రాజ్ అంటే నాకు ఇష్టం. నాకు మంచి మిత్రుడు. రాజకీయంగా మాకు భిన్నాభిప్రాయాలు ఉన్నప్పటికీ ఒకరి పట్ల ఒకరికి ఎంతో గౌరవం ఉంది. ఆయనతో ఒక సినిమా కోసం వర్క్ చేస్తున్నా. భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయి. దోషులకు శిక్షపడాలని నేను ట్వీట్ పెట్టినప్పుడు ఆయన ఆవిధంగా కామెంట్ చేయాల్సిన అవసరం లేదు.' అని పవన్ అన్నారు.

## థియేటర్‌లో 'దేవర' చూస్తూ
# అభిమాని మృతి

జూ.ఎన్టీఆర్ 'దేవర' విడుదల సందర్భంగా కడపలో విషాదం చోటు చేసుకుంది. స్థానిక అప్సర థియేటర్‌లో సినిమా చూస్తూ మస్తాన్ వలీ అనే అభిమాని కుప్పకూలాడు. వెంటనే అతడిని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా అప్పటికే మరణించినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మృతికి గుండెపోటే కారణమని భావిస్తున్నారు. మృతుడిది సీకే దిన్నె మండలం జమాల్‌పల్లిగా గుర్తించారు.

నేటి దినపత్రిక సూర్య www.suryaa.com EVENING EDITION 4PM



# నేడు తిరుమలకు జగన్

ఏపీ మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ తిరుమల పర్యటన తీవ్ర ఉత్కంఠ రేపుతున్నది. శుక్రవారం సాయంత్రం వైఎస్ జగన్ తిరుపతి చేరుకుంటారు. శనివారం ఉదయం 10.30 గంటలకు తిరుమల శ్రీవారిని దర్శించుకోనున్నారు. కాలి నడకన తిరుమల వెళ్లాలనుకున్నప్పటికీ.. గాయం తిరగబెట్టడంతో ఆయన రోడ్డు మార్గం ద్వారా ఏడుకొండలవారి సన్నిధికి చేరుకుంటారు. కాగా, జగన్ పర్యటన నేపథ్యంలో పోలీసులు తిరుపతి జిల్లాలో 30 యాక్ట్ విధించారు. ర్యాలీలు, సభలు, సమావేశాలపై ఆంక్షలు విధించారు.జగన్ తిరుమలకు వస్తుండటంతో వైసీపీ, కూటమి నేతలకు ముందస్తుగా నోటీసులు జారీచేస్తున్నారు. కడప, అన్నమయ్య, నెల్లూరు, చిత్తురూ జిల్లాల నుంచి వైసీపీ కార్యకర్తలు భారీగా తరలిరానున్న నేపథ్యంలో జిల్లా సరిహద్దుల్లో విస్తృతంగా తనిఖీలు చేస్తున్నారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే వదిలిపెడుతున్నారు. అనుమానితులను అదుపులోకి తీసుకుంటున్నారు.తిరుమల పర్యటనలో జగన్‌కు వెయ్యి మంది పోలీసులకు భద్రతను పటిష్టం చేశారు. కాగా, డిక్లరేషన్ ఇచ్చిన తర్వాతే జగన్ తిరుమలలో అడుగుపెట్టాలని బీజేపీ, హిందూ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. లేనట్లయితే జగన్‌ను అలిపిరి వద్ద అడ్డుకుంటామని హెచ్చరిస్తున్నాయి. ఈ నేపథ్యంలో శుక్రవారం ఉదయం 10 గంటలకు తిరుపతిలో బీజేపీ, హిందూ సంఘాల నేతలు సమావేశం కానున్నారు.

### డిక్లరేషన్ అంటే ఏమిటీ?

టీటీడీ నిబంధనల ప్రకారం అన్యమతస్థులు శ్రీవారి దర్శనానికి వచ్చినప్పుడు కచ్చితంగా అఫిడవిట్ సమర్పించాలి. దేవాదాయశాఖ చట్టం 30/1987ని అనుసరించి 1990లో అప్పటి ప్రభుత్వం ఒక జీఓను విడుదల చేసింది. దీన్ని అనుసరించి హిందువులు కాని వ్యక్తులు/ అన్యమతస్థులు శ్రీవారి ఆలయంలోకి ప్రవేశించాలంటే ముందుగా డిక్లరేషన్ ఫారంపై సంతకం పెట్టాలి. తాను వేరే మతానికి సంబంధించిన వ్యక్తినని, అయినా శ్రీవేంకటేశ్వరస్వామిపై నమ్మకం, గౌరవం ఉన్నందున తనను దర్శనానికి అనుమతించాలని కోరుతూ వివరాలు పొందుపరిచి, సంతకం చేయాలి.



## చైతన్యపురి, సత్యనగర్ లో
# ఉద్రిక్తత

చైతన్యపురి సత్య నగర్ లో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. మూసీ రివర్ బెడ్ నిర్మాణాలు గుర్తించి రెవిన్యూ అధికారులు మార్కింగ్ చేపట్టారు. మార్కింగ్ చేస్తున్న అధికారులను స్థానికులు అడ్డుకుంటున్నారు. భారీ పోలీస్ బందోబస్తుతో మార్కింగ్ ప్రక్రియ కొనసాగుతుంది. తమ ఇళ్లపై మార్కింగ్ చేయొద్దని పెట్రోల్ పోసుకుని బాధితుల ఆత్మహత్య యత్నం చేపట్టడంతో అక్కడ తీవ్ర ఉద్రికత్త పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో పోలీసులు బాధితునికి అడ్డుకుని ఆసుపత్రికి తరలించారు. మరోవైపు మూసి నివాసితుల ప్రాంతాల్లో ఉద్రిక్తత కొనసాగుతుంది. ఇళ్లకు మార్కింగ్ వేయకుండా మూసీ నివాసిత ప్రజలు అధికారులను వెనక్కి పంపిస్తున్నారు. దీంతో కొత్తపేట మారుతి నగర్ లో అధికారుల మూసీ సర్వే నిలిచిపోయింది. మూసి బాధితులకు LB నగర్ బీజేపీ కార్పొరేటర్లు మద్దతు తెలిపారు. బాధితుల ఆందోళనలకు మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ సంఘీభావం ప్రకటించారు. ఇక.. మూసి పరివాహిక ప్రాంత బాధితులకు వనస్థలిపురం డబుల్ బెడ్ రూం ఇండ్లకు తరలించారు. దీంతో వారు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. త్రాగడానికి నీరు లేక వాటర్ బాటిల్స్ కొనుక్కొని త్రాగే పరిస్థితి వచ్చిందన్నారు. నివాసానికి కనీస వసతులు ఏర్పాటు చేయకుండా.. దిల్ సుక్ నగర్ మూసి పరివాహక ప్రాంతం నుండి చిన హైడ్రా,ముసిపల్ అధికారులు వనస్థలిపురంకు తరలించారని మండిపడ్డారు.

## అన్ని ఫార్మాట్ల క్రికెట్‌కు
# డ్వేన్ బ్రావో వీడ్కోలు




వెస్టిండీస్ స్టార్ ఆల్‌రౌండర్ డ్వేన్ బ్రావో భారత క్రికెట్ అభిమానులకూ సుపరిచితుడే. చెన్నై సూపర్ కింగ్స్ తరఫున ఐపీఎల్‌లో ప్రాతినిధ్యం వహించాడు. ఇప్పటికే అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన సంగతి తెలిసిందే. తాజాగా అన్నిరకాల క్రికెట్ నుంచి రిటైర్‌మెంట్ తీసుకున్నట్లు ప్రకటించాడు. కరీబియన్ ప్రీమియర్ లీగ్ సందర్భంగా గాయానికి గురికావడంతో ఈ నిర్ణయం తీసుకున్నాడు. వచ్చే నెలలో 41వ ఏడాదిలోకి అడుగుపెట్టనున్న బ్రావో 2021లోనే ఇంటర్నేషనల్ క్రికెట్‌ను వదిలిపెట్టేశాడు. అప్పట్నుంచి లీగుల్లో మాత్రమే ఆడుతూ వస్తున్న బ్రావో ఇకపై క్రికెటర్‌గా కనిపించడు. ఇప్పటికే సీఎస్కే, అఫ్గానిస్థాన్ జట్లకు కోచ్‌గా వ్యవహరిస్తున్నాడు. ఇకనుంచి కోచింగ్ కెరీర్‌పై దృష్టిపెడతానని ఓ ప్రకటనలో వెల్లడించాడు. "నా జీవితానికి ఎంతో ఇచ్చిన క్రికెట్‌కు వీడ్కోలు పలికే రోజు వచ్చేసింది. ఐదేళ్ల వయసు నుంచి క్రికెట్టే శ్వాసగా బతికా. విండీస్ తరఫున ఆడటం ఒక అదృష్టమైతే.. వివిధ దేశాల్లో లీగుల్లో పాల్గొనడం సరదాగా అనిపించింది. ఇప్పటివరకు ప్రతి మ్యాచ్‌నూ ఆస్వాదించా. ఇకపై కొత్త బాధ్యతల్లో ఉన్నతస్థాయికి చేరుకోవడానికి ప్రయత్నిస్తా. నేను కలలుగన్నట్లు అత్యుత్తమ క్రికెటర్‌గా మారడానికి చాలామంది భాగస్వామ్యం ఉంది. వారందరికీ కేవలం ధన్యవాదాలు మాత్రమే సరిపోవు. నేను సాధించిన వాటన్నింటినీ వారికే అంకితం చేస్తున్నా" అని బ్రావో వెల్లడించాడు. "నాకు అన్నీ అందించిన ఆటకు ఈరోజు వీడ్కోలు పలుకుతున్నాను. ఐదేళ్ల వయస్సు నుండి నేను చేయాలనుకున్నది ఇదేనని నాకు తెలుసు. ఇది నేను ఆడాలని నిర్ణయించుకున్న క్రీడ. నాకు దేనిపైనా ఆసక్తి లేదు. నా జీవితమంతా మీకు అంకితం చేశాను. నా కోసం, నా కుటుంబం కోసం కలలుగన్న జీవితాన్ని నాకు క్రికెట్ ఇచ్చింది. అందుకు కృతజ్ఞతలు చెబుతున్నాను. 21ఏళ్ల ప్రొఫెషనల్ క్రికెటర్‌గా ఎన్నో ఎత్తుపల్లాలతో నిండిన అద్భుతమైన ప్రయాణం ఇది. నా వరకు 100 శాతం ఆటను అందించాను. నా మనసు ఇప్పటికీ ఆటను కొనసాగించాలని కోరుకుంటుంది. కానీ నా శరీరం సహకరించడంలేదు. ఒత్తిడిని భరించలేను. నా సహచరులను, నా అభిమానులను, ప్రాతినిధ్యం వహిస్తున్న జట్లను నిరాశపరచడం ఇష్టం లేదు. ఈ రోజు క్రీడ నుండి రిటైర్‌మెంట్‌ను అధికారికంగా ప్రకటిస్తున్నాను." అని బ్రావో తన రిటైర్మెంట్ పోస్ట్‌లో పేర్కొన్నాడు. "సంవత్సరాలుగా మీ అచంచలమైన ప్రేమ, మద్దతుకు కృతజ్ఞతలు చెబుతున్నాను. ప్రపంచవ్యాప్తంగా, ముఖ్యంగా ట్రినిడాడ్ అండ్ టొబాగోలో ఉన్న నా అభిమానులందరికీ ధన్యవాదాలు. నా కెరీర్ గురించి, ఈ నిర్ణయం గురించి నేను పశ్చాత్తాపపడను. మరొకసారి ప్రేమతో కలుస్తాను" అని బ్రేవో పేర్కొన్నాడు. ఇక సీపీఎల్‌లో బ్రావో మొత్తం 107 మ్యాచ్‌లు ఆడాడు. 20.62 సగటు, 129.33 స్ట్రైక్ రేట్‌తో 1,155 పరుగులు చేశాడు. అలాగే 23.02 ఎకనామీతో 129 వికెట్లు తీశాడు. మొత్తంగా టీ20 ఫార్మాట్‌లో బ్రావో 582 మ్యాచ్‌లలో 631 వికెట్లతో పొట్టి ఫార్మాట్‌లో ఒక బెంచ్‌మార్క్‌ని నెలకొల్పి తన అద్భుతమైన కెరీర్‌ను ముగించాడు.






## షకిబ్ రిటైర్మెంట్ టీ20లకు వీడ్కోలు

బంగ్లాదేశ్ ఆల్‌రౌండర్ షకిబ్ అల్ హసన్ అంతర్జాతీయ టీ20 క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు. ఈ ఏడాది ముగిసిన టీ20 ప్రపంచకప్‌తో తాను చివరి మ్యాచ్‌ను ఆడేశానని తెలిపాడు. పొట్టి ఫార్మాట్‌కు గుడ్ బై చెప్పిన అతడు టెస్టుల విషయంలో మాత్రం బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు (బీసీబీ)పై భారం వేశాడు. అక్టోబర్‌లో సొంతగడ్డపై దక్షిణాఫ్రికాతో జరిగే టెస్టులో ఆడాలని అనుకుంటున్నానని, అలా జరగకుంటే భారత్‌తో కాన్పూర్ టెస్టే తనకు చివరిదని తెలిపాడు. 'టీ20 ప్రపంచకప్‌తో అంతర్జాతీయ స్థాయిలో నేను చివరి మ్యాచ్ ఆడేశాను. ఈ విషయమై ఇప్పటికే సెలెక్టర్లతో చర్చించాను. 2026 వరల్డ్ కప్ నేపథ్యంలో నాకంటే మెరుగైన ఆటగాళ్లు జట్టులోకి వస్తారని ఆశిస్తున్నా. నా సొంతమైదానం మీర్‌పూర్‌లో చివరి టెస్టు మ్యాచ్ ఆడాలని కోరుకుంటున్నా' అని అన్నాడు. వన్డేలలో మాత్రం వచ్చే ఏడాది జరిగే ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ ఆఖరిదని షకిబ్ తెలిపాడు.

## అమెరికాలోని గన్ కల్చర్‌పై కొత్త చట్టం
# తీసుకొచ్చిన బైడెన్



అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. మరికొన్ని వారాల్లో తన పదవీ కాలం ముగుస్తున్న నేపథ్యంలో అమెరికాలో గన్ కల్చర్ తగ్గించేందుకు ప్లాన్ చేస్తూ కీలక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ క్రమంలో తుపాకీ హింసకు అంతం పలకాలనే ఉద్దేశంతో బైడెన్ కొత్త చట్టంపై సంతకాలు చేశారు. తాజాగా బైడెన్ ట్విట్టర్ వేదికగా..'అమెరికాలో గన్ కల్చర్ కారణంగా చాలా మంది పిల్లలు చనిపోతున్నారు. వ్యాధులు, ప్రమాదాల కారణంగా మృతి చెందుతున్న చిన్నారుల కంటే.. తుపాకీల కారణంగా మరణించిన వారి సంఖ్యే ఎక్కవగా ఉంది. ఇది చాలా బాధాకరమైనది. ఈ హింసను అంతం చేయడానికి నేను, ఉపాధ్యక్షురాలు కమలాహారిస్ కృషి చేస్తున్నాం. మీరు మాతో చేతులు కలపండి తుపాకీ హింసను అరికట్టేందుకు ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై తాను సంతకాలు చేస్తున్నాను' అంటూ కామెంట్స్ చేశారు. ఆర్డర్ ప్రకారం, మొదటి భాగం మెషిన్ గన్ మార్పిడి పరికరాలతో సహా ఉత్పన్నమయ్యే తుపాకీ బెదిరింపులుపై ప్రభుత్వం దృష్టి పెడుతుంది. ఇది హ్యాండ్ హెల్డ్ గన్ లేదా పిస్టల్‌ను ఆటోమేటిక్ తుపాకీ లేదా ఆయుధంగా మారుస్తుంది. ఇటువంటి పరికరాలు ఇప్పటికే చట్టవిరుద్ధం, అయితే చట్ట అమలు సంస్థలు అటువంటి పరికరాలను విచక్షణారహితంగా ఉపయోగించడాన్ని నిరోధిస్తుంది. కొత్త చట్టం దాని లభ్యతపై అణిచివేతను నిర్ధారిస్తుంది.

# గ్లామర్‌తో ప్రగ్యా జైస్వాల్

రోజు రోజుకూ ప్రగ్యా జైస్వాల్ గ్లామర్ ఫోటో షూట్స్ పెరుగుతూ వెళుతున్నాయి. కొత్త కొత్త డ్రస్సుల్లో ఫోటోలు దిగుతూ సోషల్ మీడియాలో హీట్ పెంచుతోంది ఈ పొడుగు కాళ్ళ సుందరి.హీరోయిన్లు స్విమ్ సూట్ వేయడం కొత్త కాదు. కానీ, ఈ ఫోటోల్లో ప్రగ్యా జైస్వాల్ ను చూశారా? స్విమ్ సూట్ మీద కొత్తగా కోట్ వేశారు. గ్లామర్ ఫోటో షూట్ కు కొత్త స్టయిల్ అద్దారు ఆవిడ. ఇటీవల బాలీవుడ్ ఖిలాడీ అక్షయ్ కుమార్ సినిమా 'ఖేల్ ఖేల్ మే'లో ప్రగ్యా జైస్వాల్ నటించారు. అందులో ఆదిత్య సరసన ఆమె కనిపించారు. 'ఖేల్ ఖేల్ మే' తర్వాత ప్రగ్యా జైస్వాల్ ఫోటో షూట్స్ పెరిగాయి. బాలీవుడ్ బోల్డ్ బ్యూటీలకు స్ట్రాంగ్ కాంపిటీషన్ ఇచ్చేలా ఆవిడ ఫోటో షూట్స్ చేస్తున్నారు. స్విమ్ సూట్... పైన కోట్ వేసి... ప్రగ్యా జైస్వాల్ చేసిన ఈ లేటెస్ట్ ఫోటో షూట్ ప్రజెంట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.ప్రగ్యా జైస్వాల్ కొన్ని రోజుల క్రితం సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫోటో ఇది. తన పొడవాటి కాళ్ళు హైలైట్ అయ్యేలా చేసిన ఈ ఫోటో షూట్ ట్రెండ్ అయ్యింది.